

నిష్పక్షపాత నిర్భయ నిజదర్పణం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక




బుధవారం 29-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 29 రూ॥ 6.00



## తెలంగాణ బీజేపీలో సంజయ్ తో సమానమైన మాటకారి ప్రీతి రెడ్డి అని కొనియాడబడుతోంది.




ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888











# బడి, భక్తి బీజేపీ పార్టీ!




## దైవ చింతన చాలా వున్న ప్రీతి రెడ్డి

యూనివర్సిటీలో మహా శివరాత్రి వేడుకలు. హనుమాన్ జయంతి ఉత్సవాలు.

- ఇంట్లో విశేషమైన పూజలు.
- ఆధ్యాత్మిక చింతనతో బీజేపీ వైపు అడుగులు.
- దైవ భక్తితో బీజేపీ పార్టీ వైపు చూపులు.
- సబ్కా సాత్.. సబ్కా వికాస్ ప్రీతి రెడ్డిని ఆకర్షించిన అంశాలు.
- ప్రధాని మోడీ పాలనలో ప్రజలు సుఖ శాంతులు.

## హైదరాబాద్ వద్దు..భాగ్యనగర్ ముద్దు అనేది ప్రీతి రెడ్డి ఆలోచన.



- ప్రజలందరి చేత భాగ్య నగరం అని పిలిపించే కార్యాచరణ.
- ప్రీతి రెడ్డి వ్యాఖ్యలకు పెరుగుతున్న తెలంగాణ ప్రజల మద్దతు

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



## హైదరాబాద్ పేరు భాగ్యనగరంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## విదేశాలకు వెళ్ళినప్పుడు మీది పాకిస్తాన్ హైదరాబాదా లేక ఇండియా లోని హైదరాబాదా అని ప్రశ్నిస్తుంటే మనస్సు చివుక్కు మంటోంది.

- ప్రీతి రెడ్డి పిలుపుతో రామదండులా కదులుతున్న యువత
- ఇండియా లో తెలంగాణ హైదరాబాద్ అని చెప్పాల్సివస్తోంది.
- ఒక రకంగా అవమానంగా భావించాల్సి వస్తోంది.
- తన వ్యాఖ్యలతో ఒక్కసారిగా తెలంగాణ ప్రజలను ఆలోచించే విధంగా చేసింది
- రాష్ట్రవ్యాప్తంగా భాగ్యనగరే కావాలి అని ప్రజలకు అనిపించే విధంగా మాట్లాడింది
- రాజకీయ చాణుక్యుడైన మామ మల్లారెడ్డి శిష్యురాలిని అనిపించుకుంది.

హైదరాబాద్, నేటిధాత్రి:

రాజకీయాల్లోకి కొందరు హఠాత్తుగా దూసుకొస్తారు. విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటారు. బలమైన నాయకులుగా తయారౌతారు. చూస్తుండగానే పెద్ద నాయకులౌతారు. అలాంటి కోవలోకే ప్రతీ రెడ్డి రానున్నారా? అనే చర్చ తెలంగాణలో బలంగా వినిపిస్తోంది. నిజానికి ప్రీతిరెడ్డికి తెలంగాణలోనే కాదు, ఏపిలో కూడా ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ వుంది. ఉన్నత విద్యావంతురాలిగా, విద్యా సంస్దల అదినేతగా, వాటి నిర్వాహకురాలిగా సుపరిచితురాలు. సహజంగా విద్యా సంస్ధలకు చెందిన వ్యక్తులు బైట ప్రపంచానికి పెద్దగా తెలియదు. ఎక్కడో ఏదో టీవిల్లోనో, న్యూస్ పేపర్లలో అప్పుడప్పుడూ సక్సెస్ స్టోరీలలో కనిపిస్తుంటారు. వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఇతరలు ఎదగాలన్న లక్ష్యంతో మీడియా వారిని ప్రపంచానికి పరిచయం చేస్తుంది. కాని ప్రతీరెడ్డి అందుకు భిన్నం. సోషల్ మీడియా యుగంలో ఆమె మీడియా పరిచయం కంటే ముందే కొన్ని లక్షల మందికి తెలుసు. పైగా మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు కావడం కూడా అదనపు బలం చేకూరింది. అయితే ఇటీవల ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తుందన్న వార్తలు జోరందుకున్నాయి. నిజానికి గత ఎన్నికల్లోనూ ఆమె రాజకీయ ప్రవేశం గురించి కొన్ని వార్తలు వచ్చినా వాటిని అప్పుడే ఖండించింది. తాను కేవలం ఎమ్మెల్యేల మల్లారెడ్డి తొలి రాజకీయ ప్రవేశం నుంచి కనిపిస్తున్నారు. ప్రజలకు చేరువౌతున్నారు. అలా మేడ్చల్ జిల్లాలో జరిగే అనేక ఎన్నికల సమయాల్లోనూ ప్రచారం నిర్వహించే బాద్యతలు ఆమె చేపడుతూ వచ్చారు. గత ఎన్నికల ముందు ఆమె కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కూడా వార్తలు వినిపించాయి. కాని అవి కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ఎన్నికలకు మూడేళ్ల ముందుగానే ఆమె రాజకీయ ప్రవేశంపై వార్తలు విరివిగా వస్తున్నాయి. వాటిని ఆమె కూడా ఎక్కడా ఖండించలేదు. అంటే మౌనం అంగీకారం అనే అర్దం నిజం కాబోతుందన్న తెలిపోయింది. అయితే ఆమె బిఆర్ఎస్‌కు దూరంగా బిజేపికి చేరువకానున్నారు. సహజంగా విద్యార్ధి రాజకీయాల ఎంతో కొంత ఒంటబట్టినా, అప్పుడు రాజకీయ ప్రవేశం ఆగిపోయిన వారు ఇలా అవకాశం కలిసి వచ్చినప్పుడు చేరుతుంటారు. సహజంగా మన దేశంలో దేశ భక్తి, దైవ భక్తి వున్న వారు ఎక్కువగా బిజేపి పార్టీని కోరుకుంటుంటారు. అది సహజం. ప్రీతి రెడ్డిలో ఎనలేని దేశ భక్తి వుంది. ప్రాంత భక్తి వుంది. ఆమె విదేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడైనా మీరు ఎక్కడినుంచి వచ్చారన్న ప్రశ్నకు చెప్పే సమాదానం తర్వాత అవతలి వారు మరో ప్రశ్న వేయడం విచిత్రంగా అనిపించేది. ఎక్కడి నుంచి వచ్చారు అనే ప్రశ్నకు ఎవరైనా హైదరాబాద్ అని చెబుతుంటాం. ఏ హైదరాబాద్ అని అవతలి వ్యక్తులు మరో ప్రశ్న వేసినప్పుడు మరీ చిత్రంగా తోస్తుంది. అంటే మీరు ఇండియనా, లేక పాకిస్తానా? అర్థం వచ్చేలా వారి ప్రశ్న వుండడం ఆమెను ఒక దశలో కలిచి వేసినంత పనైంది. మన దురదృష్టమేమిటంటే మన దాయాది దేశం పాకిస్తాన్‌లో కూడా ఓ హైదరాబాద్ వుండడం దౌర్భాగ్యం. ఆ పేరు అక్కడ కూడా పేరొందని ప్రాంతం కావడం మనకు మరీ ఇబ్బందికరం. అందుకే విదేశాలలో ఏ హైదరాబాద్ అనే ప్రశ్న వినాలంటే కూడా ప్రీతిరెడ్డికి ఇబ్బందిగా అనిపించేది. అయినా మన హైదరాబాద్ పేరు పూర్వ అది కాదు. మనం ఇప్పుడు పిలుచుకుంటున్న హైదరాబాద్ ఒకప్పుడు గోల్కొండ రాజ్యం. ముత్యాల నగరం అని కూడా అనేవారు. హైదరాబాద్ చుట్టూ అందమైన తోటలు వుండేవి. అందువల్ల బాగ్ నగరం అని కూడా పిలుస్తూ వుండేవారు. తర్వాత కాలంలో బాగ్యమతి అనే యువతి పేరు మీద బాగ్యనగర్ అని ఎక్కువ ప్రచారంలోకి వచ్చింది. తర్వాత ముస్లిం రాజులో ఒకడైన హైదర్ పేరు మీద హైదరాబాద్ గా పిలవడం మొదలైంది. అయితే అప్పుడు కొంత వ్యతిరేకత వచ్చింది. హైదర్ అనే పదానికి సింహం అని అర్ధం వస్తుంది. అప్పట్లో హైదరాబాద్ చుట్టూ అటవీ ప్రాంతం విస్తరించి వుండేది. అది సింహాలకు నిలయంగా వుండేది. అందువల్ల ఆ పేరు పెట్టినట్లు నాటి ముస్లిం రాజులు నమ్మించారు. తర్వాత అదే పేరు సుస్థిరం చేశారు. కాని హైదరాబాద్‌ను బాగ్యనగరం అని కూడా పిలుస్తూ వుండేవారు. బిజేపి పార్టీ ఏర్పాటైన తర్వాత బాగ్యనగర్ అనేది బాగా ప్రసిద్ది చెందింది. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో కూడా బాగ్యనగర్ అనే పేరును విసృతంగా వాడుతూ వచ్చారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వాలు బాగ్యనగర్ అనే పేరును మరుగున పడేస్తూ వచ్చారు. బిజేపి పార్టీ మళ్లీ ఆ పేరును పదే పదే ప్రస్తావిస్తూ వచ్చింది. కాని ఇటీవల ప్రీతిరెడ్డి చేసిన కొన్ని ప్రకటనల మూలంగా బాగ్యనగర్ ఉద్యమం మొదలైందని చెప్పాలి. ఆమె ఇచ్చిన పిలుపు మేరుకు బిజేపికి చెందిన వానర సేన లాంటి సంస్ధలు జనంలోకి విపరీతంగా తీసుకెళ్తున్నారు. ఆమె కూడా ఎక్కడ ఈ ప్రస్తావన వచ్చినా బాగ్యనగర్ అంటూ సంబోధిస్తుండడంతో ప్రజలను ఆకట్టుకుంటోంది. మన హైదరాబాద్‌ను ప్రస్తావిస్తే, విదేశాలలో పాకిస్తాన్‌ను గుర్తుచేయడం అనేది మన దేశభక్తులకు ఎంతైనా ఇబ్బంది కరం. దేశ భక్తి, దైవ భక్తి ఎంతో వున్న ప్రీతిరెడ్డికి మన నగరాన్ని ఇకపై బాగ్యనగరం అనే పేరుతోనే అందరూ ప్రస్తావించాలని సూచించడం మొదలు పెట్టింది.

ఈ విషయాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తోంది. ఇది వ్యక్తిగతంగా ఆమెకు, రాజకీయంగా బిజేపికి ఎంతో ప్లస్ అవుతుందని చెప్పడంలో సందేహం లేదు. ఇంత అంకితభావంతో గతంలో ఎవరూ బాగ్యనగర్ అని ఒక ఉద్యమంగా తీసుకెళ్లలేదు. నిజం చెప్పాలంటే ఎన్నికల సమయంలోనే ఎక్కువగా ఆ మాట వినిపించేది. గణేష్ నవరాత్రుల సమయంలో బాగ్యనగర్ ఉత్సవ సమితి అనే పేరుతో వినిపించేది. అంతే కాని ఏ రాజకీయ పార్టీ కూడా ఇప్పటికీ ఈ పదం వాడడానికి ధైర్యం చేయలేదు. ఎందుకంటే ముస్లిం ఓట్లు ఎక్కడపోతాయో? అనే భయంతో ఒక్క బిజేపి తప్ప మరే పార్టీ బాగ్యనగర్ అనేందుకు ధైర్యం చేయలేకపోయాయి. ఇప్పటికీ వాటి నోటి నుంచి ఆ పదం రావడానికి కూడా ఇష్టపడరు. అందుకే ప్రతీరెడ్డి ఎంతో ధైర్యం చేశారు. బాగ్యనగర్ అనే పేరును ప్రతి వ్యక్తి చేత అనిపించేలా ఆమె పదే పదే గుర్తు చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జై తెలంగాణ అని అందరూ అనేలా ఉద్యమం ఎలా సాగిందో ఇప్పుడు బాగ్యనగర్ అనే పదం ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు ప్రతీరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు. దేశభక్తి, దైవ భక్తికి సంబంధించి ప్రజల్లో నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచేందుకు కూడా ఎంతో దోహదపడుతున్నారు. మన దేశం బలమైన హిందూ దేశంగా నిర్మాణం సాగాలని ఆమె కోరుకుంటున్నారు. అందుకే ఆమె కార్యాచరణలోకి దిగారు. ఏకంగా మూడు క్యాంపస్‌లకు చెందిన విద్యార్ధులు, వారి తల్లిదండ్రులు, కాలేజీల సిబ్బందితో కలిసి ఆమె నిర్వహించిన శివరాత్రి ఉత్సవం తెలంగాణలోనే కాదు, దేశంలో కూడా ఒక ట్రెండ్ సెట్ చేసింది. సహజంగా విద్యా సంస్ధల్లో భక్తి పరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు ధైర్యం చేయరు. అదే మైనార్టీ స్కూళ్లలో వారి ఆద్యాత్మిక కార్యక్రమాలు జరిగితే ఎవరూ ప్రశ్నించరు. కాని మన హిందూ స్కూళ్లలో హైందవ సంస్కృతి కనిపించేలా వుంటే మాత్రం రాజకీయం చేస్తారు. అలాంటి రోజులకు చరమగీతం పాడేలా మొదటిసారి ప్రతీరెడ్డి మల్లారెడ్డి కాలేజీల క్యాంపస్‌లో మహాశివరాత్రి ఉత్సవం నిర్వహించారు. ఉపవాసం, జాగరణం తోపాటు శివయ్యకు అబిషేకాలు, పూజలు పెద్దఎత్తున నిర్వహించి తన ధైర్యం ఏమిటో ప్రతీరెడ్డి చూపించారు. బిజేపి పెద్దల దృష్టిలో పడ్డారు. భవిష్యత్తు తెలంగాణ రాజకీయాలకు ఒక ఐకాన్‌గా ప్రతీరెడ్డిని ఎంపిక చేయాలని బిజేపి పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యావంతురాలు కావడం వల్ల దేశ వర్తమాన రాజకీయాలు, పరిస్థితులు, ఆర్ధిక స్దితిగతులపై ఆమెకు సంపూర్ణ అవగాహన వుంది. మన దేశ ఇతర ప్రపంచ దేశాలలో పోటీ పడుతూ ఎకానమీలో దూసుకెళ్తున్న విదానం ఆమెకు తెలుసు. ఇప్పటికే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమీగా మన దేశాన్ని తీర్చిదిద్దిన ప్రదాని మోడీ పాలన అంటే ప్రీతిరెడ్డికి ఎంతో గౌరవం. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయించి, భవిష్యత్తు బారతంలో మహిళపాత్రను పెంచిన బిజేపికి ఆమె దగ్గరౌతూ వచ్చింది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజేపికి అదికారంలోకి రావాలంటే ప్రీతి రెడ్డి లాంటి నాయకులు కావాలి. ఆమె వాక్పటిమ, మాట్లాడే విధానం, ప్రజలకు అర్దమయ్యే తరహా ప్రసంగం ఆమెలో గొప్ప నాయకత్వ లక్షణాలు అని చెప్పొచ్చు.




సమాచారయుత వార్తల నిలయం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

బుధవారం 29-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 29 రూ॥ 6.00




## సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

### పిల్లలతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

12లో

## ఫ్యూచర్ కోసమే.. సిటీ నిర్మాణం



- ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన

హైదరాబాద్, నేటిధాత్రి:
ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల

12లో



## డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

### నేడు జైలు నుంచి విడుదల అయ్యే ఛాన్స్

హైదరాబాద్, నేటిధాత్రి:
మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరపున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.
బెయిల్ మంజూరు కావడంతో బుధవారం చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.. ఒక నెలకు పైగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఎపికి చెందిన ఓ ఎంపి కూడా దొరికినా స్టేషన్ బెయిల్‌తో బయటకు వచ్చారు.

## కొత్త బాస్

### తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన డీజీపీగా ప్రమోషన్ పొందనున్నారు. ఈ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ కె. శివధర్ రెడ్డి ఏప్రిల్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు.
ఏప్రిల్ నెలాఖరులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యమైంది. అందుకు రాష్ట్రంలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్ల జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఆ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

## గూగుల్ ..ఏపీకి గేమ్ ఛేంజర్

### దేశానికి ఏపీ డేటా గేట్‌వేగా నిలుస్తుంది



- గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న గూగుల్
- 2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి
- ఎంఓయూలతోనే కాదు..వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం
- గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు



విశాఖపట్నం, నేటిధాత్రి:
గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ. .అంతర్జాతీయ డేటా గేట్‌వేగా

12లో

## ఇదేనా మీ ప్రజాస్వామ్యం..?

### సీసీ కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు


- అలాంటి పోలీస్ అధికారులను వదలం
- మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక



సంగారెడ్డి, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు, సీట్లు, కమిషన్లు

04లో

## చర్లపల్లి స్టేషన్ వద్ద భూమి కేటాయించండి



### సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్, నేటిధాత్రి:
ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సౌకర్యాల కోసం అవసరమైన భూ కేటాయింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ దగ్గర రోడ్లు, పార్కింగ్ కోసం భూమి, సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు విస్తరణ గురించి లేఖలో ప్రస్తావించారు. చర్లపల్లి స్టేషన్ దగ్గర రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వాటిని విస్తరించాలని కోరారు. పార్కింగ్ కోసం స్టేషన్ దగ్గర అదనంగా 5 ఎకరాల భూమి కావాలన్నారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా రోడ్లు ఇరుకుగా ఉన్నాయని.. విస్తరణ పనులు త్వరగా పూర్తి
చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం స్వయంగా వీటిపై దృష్టి సారించాలని కోరారు.

## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్



- 70 నిముషాల్లోనే ప్రయాణం
- చంద్రబాబు విజినరీ లీడర్
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

విశాఖపట్నం, నేటిధాత్రి:
చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి – హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల

12లో

## రాష్ట్రంలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు

- అనవసర భయాందోళనలకు గురి కావద్దు
- పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 27 వ తేదీన డిమాండ్ ను మించి పెట్రోల్ , డీజిల్ లను 29,939 కిలో లీటర్లు సరఫరా చేసినట్లు వివరించారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్లు డీజిల్ కు డిమాండ్ ఉండేదని ఆయన తెలిపారు. కానీ 27 వ తేదీన 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్ ను వాహనదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సరఫరాను క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అపోహాలతో పెట్రోల్, డీజిల్ ను నిల్వచేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సూచించారు.

## 42శాతంతో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలు

### రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం బీసీలను అణచివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పంచాయతీ ఎన్నికలలో 53శాతం, మున్సిపల్‌లో 68 శాతం బీసీలు గెలిచి సత్తా చాటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను ఆయన కోరారు

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు

04లో

## గూగుల్ తో మారనున్న విశాఖ ముఖచిత్రం

- సరికొత్త చరిత్రకు నాంది పలికాం
- గూగుల్ సెటంర్ కార్యక్రమంలో లోకేశ్



విశాఖపట్నం, నేటిధాత్రి:
డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో ప్రయోజనాలు చూపిస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం తర్లువాడలో రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ సంస్థ

12లో

## ఏఐ యుగంలో గూగుల్ డేటా సెంటర్ కీలకం

- గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు
- గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే

12లో



నేటిధాత్రి®
నిష్పక్షపాత వార్తల నిజరూపం
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక



బుధవారం 29-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 29 రూ॥ 6.00


నేటిధాత్రి®

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోండి - ఆర్.డి. శ్రీధర్...



**నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చేశారు...**

**తిరుపతి, నేటిధాత్రి:** శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి సన్నిధి వీధికి చెందిన ఆర్.డి. శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో కుటుంబం సభ్యులతో కలిసి మాట్లాడారు. సన్నిధి వీధిలో రెండు ఇండ్లను అనధికారికంగా కూల్చివేసి, ప్రశ్నించినందుకు మున్సిపల్ అధికారులు మూడో ఇంటికి నోటీసులు ఇచ్చారని వారు తెలిపారు. ఇంకా, తమను బెదిరిస్తూ ఇంటి ముందు గుమికూడి దుర్భాషలాడటం, గేటుకు తాళం వేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. సిడిఎంఏకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని, ఎమ్మెల్యేను కలిసినా న్యాయం జరగలేదని వాపోయారు. జేసీబీలతో ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తే అగ్ని ప్రమాదం జరిగే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు...

# పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు

**మోడీ ప్రభుత్వం వైఫల్యం... సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' నివారించండి మోడీ ప్రభుత్వ కుట్రలను ఎండగట్టండిని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు విమర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతతో నో స్టాక్ బోర్డులు కన్పడుతున్నాయి. దీంతో ప్రజలు, రైతులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం లాభాపేక్షతోనే ఈ ఆయిల్ కంపెనీలు ఈ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు కలిసి సామాన్యుడిని దోచుకునేందుకు పన్నిన కుట్రలో భాగమే ఇది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచి, చమురు సంస్థల ద్వారా అన్ని బంకులకు ఆయిల్ సరఫరాను పునరుద్దరించాలని సీపీఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు

# చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమం



**ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ముప్పు సురేష్....**

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** బాల బాలికలు మరియు వారి తల్లిదండ్రులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చిన్నప్పటినుండే పిల్లలకు తల్లిదండ్రులు బాలికల భద్రతకు సంబంధించిన వివిధ చట్టాలు తెలుసుకునేలా ప్రోత్సహించాలని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ కోరారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమెట్ల గ్రామంలో అంగన్వాడీ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు మరియు బాలబాలికల భద్రతపై అవగాహన కల్పించడం ప్రస్తుత సమాజంలో అత్యంత ఆవశ్యకమని, మహిళలు మరియు పిల్లలు వారి రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో ధైర్యంగా ఎలా వ్యవహరించాలో కూడా తెలుసుకోవాలన్నారు. భద్రత యాప్ లు మరియు హెల్ప్ లైన్ల నెంబర్ల గురించి కూడా పూర్తి అవగాహన ఉండాలని, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆన్లైన్ వేధింపుల నుండి ఎలా రక్షణ పొందాలో కచ్చితంగా తెలుసుకోవాలని, బాలికలకు వారి తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్ లోని చిన్న చిన్న మెలకువలను నేర్పించాలని, అనుమానాస్పద వ్యక్తుల నుండి ఎలా తప్పించుకోవాలో కూడా తల్లిదండ్రులు నేర్పాలని, పాఠశాలలో ఉపాధ్యాయులు బాలికలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని, కౌమార దశలో వచ్చే శారీరక మార్పుల గురించి శాస్త్రీయంగా వివరించాలని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమతో వ్యవహరించినప్పుడే వారికి ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు తల్లిదండ్రులతో చెప్పుకుంటారని, తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఉండకూడదని, ఆవేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉండడం వల్ల తల్లిదండ్రులు పిల్లలకు పూర్తిగా సహకరించాలని, పోస్టర్లు మరియు కరపత్రాల ద్వారా పిల్లలకు చట్ట పరమైన నిబంధనలు మరియు హెల్ప్ లైన్ ల గురించి సమాచారం ఇవ్వడం వలన పిల్లలలో మార్పు కలుగుతుందని, పిల్లలకు కేవలం చదువు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రమాదం గురించి మరియు వారి హక్కుల గురించి అవగాహ నకల్పించడం మనందరి బాధ్యత అని చైల్డ్ సేఫ్టీ వీక్ అనేది పిల్లల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఒక వేదిక కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మేదరమట్ల గ్రామ సర్పంచ్ వైనాల ధనలక్ష్మి, ఏఎన్ఎం షబీదా, మహిళా సమైక్య పావని, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ కళావతి, పంచాయతీ సెక్రెటరీ శారద, జిపిఓ రజిత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు, తల్లులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం



అరటి పండ్ల పంపిణీ చేసిన ఇనగాల ట్రస్ట్

**పరకాల,నేటిధాత్రి:** పట్టణంలో నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనగల యువసేన అధ్యక్షుడు బొచ్చు రాకేష్ పాల్గొన్నారు. సమ్మేళనం సందర్భంగా ఇనగాల ట్రస్ట్ చారిటబుల్ ఆధ్వర్యంలో సుమారు 8,000 నుంచి 10,000 మంది భక్తులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఇనగాల ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇనుగల వెంకట్ రామ్రెడ్డికి పరకాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్,విశాల్,దిలీప్,యాకూబ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి విలేకరిని హత్య చేసిన నరహంతకుడిని ఎన్కౌంటర్ చేయాలి..

**ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి... జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.... జర్నలిస్టుల చట్టాలను కఠినతరం చేయాలి...**



**తిరుపతి, నేటిధాత్రి:** నిజాలను నిర్భయంగా వార్తల రాసిన వీ కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన నరహంతకుడిని ఎన్కౌంటర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఓ ప్రకటనలో శివమూర్తి మాట్లాడుతూ వి కోట మండలం కర్ణాటక తమిళనాడుకు బార్డర్ కావడంతో స్మగ్లింగ్ లుఅసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటాయి. వీటిపై నిఘా ఉంచి జర్నలిస్టుల వార్తలు రాస్తుంటారు. ఈ క్రమంలోనే ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి ఓ నెల క్రితం ఎర్రచందనం స్మగ్లింగ్ పై కథనం రాయడంతో పగను పెంచుకున్న ఎర్రచందనం స్మగ్లర్, రౌడీ షీటర్ తమీమ్ అతి కిరాతకంగా పైశాచికంగా వేటాడి వెంటాడి నడి బజార్ లో కత్తులతో నరికి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇటువంటి నరహంతకులను ప్రభుత్వం ఉపేక్షించకుండా ఎన్కౌంటర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నుంచి ప్రభుత్వాన్ని పోలీసు అధికారులను కోరుతున్నాము. జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జర్నలిస్టుల చట్టాలను కఠినతరం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నరహంతకులను ఎన్కౌంటర్ చేసే వరకు రాష్ట్రంలో జర్నలిస్ట్ సంఘాలు ఐక్యమత్యంతో పోరాడాలని విజ్ఞప్తి చేశారు..

# ఎస్సై సహకారంతో భూకబ్జాకు యత్నం ప్రభుత్వ ఉద్యోగిపై ఆరోపణలు

**గుంటూరుపల్లె రైతు భూమిపై కన్ను, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు..... సివిల్ కేసులో జోక్యం, ఫిర్యాదు చేస్తే ఉల్టా కేసులు పెడుతున్నారని బాధితుడి ఆవేదన**



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుంటూరుపల్లె గ్రామానికి చెందిన రైతు బుర్రి నరసింహారావు భూమిని కబ్జా చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగి రాంపాక రాంబాబు (ఆర్/బీ, డీఈ), ఆయన సోదరుడు రాంపాక నగేష్ ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి సహకారంతో భౌతిక దాడులు, రౌడీలతో హత్యాయత్నం, బూతులు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. నరసింహారావు సొంత భూమికి పాస్‌బుక్, రెవెన్యూ రికార్డులు ఉన్నప్పటికీ దౌర్జన్యంగా కబ్జాకు యత్నిస్తున్నారని, సివిల్ కేసులో జోక్యం చేసుకుని ఎస్సై రాజేష్ రెడ్డి రాంబాబుకు అనుకూలంగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన వద్ద ఆధారాలు, వీడియోలు ఉన్నాయని చెప్పినా ఎస్సై పట్టించుకోలేదని తెలిపాడు. ప్రభుత్వ ఉద్యోగి రాంబాబు, నగేష్, పైసా నాగరాజుపై చెన్నారావుపేట పీఎస్‌లో ఫిర్యాదు చేస్తే తనపైనే ఉల్టా కేసులు పెట్టి జైలుకు పంపించారని మరల కేసులు పెడతానని ఎస్సై బెదిరిస్తున్నారని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వ ఉద్యోగి ఏది చేసినా చెల్లుబాటు అవుతుందన్నట్లు ఎస్సై వ్యవహరిస్తున్నారని ఆరోపించాడు. నెక్కొండ సీఐ చెప్పినా లెక్కచేయకుండా ఎస్సై వ్యవహరిస్తున్నారని, తనకు ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు సీపీ, డీసీపీలు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు. లక్షలు సంపాదిస్తున్న నేనేమైనా చేస్తా, నన్ను ఎవ్వడూ పీకలేడు అంటూ ప్రభుత్వ ఉద్యోగి బెదిరిస్తున్నాడు. లక్షల జీతం ఇచ్చేది ఎవరిని పడితే వారిని కొట్టి తిట్టి దాడులు చేసి డబ్బులతో మేనేజ్ చేయడానికా?" అని బాధితుడు ప్రశ్నించాడు. ప్రభుత్వ ఉద్యోగి రాంబాబు దొంగతనంగా తన వరి పంటను కోసినందుకు ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, దాడులు ఆపలేదని నరసింహారావు వాపోయాడు. ఆర్/బీ ఉన్నతాధికారులు రాంబాబుపై ఎంక్వైరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుర్రి నరసింహారావు, విజ్ఞప్తి చేశారు.

# టీనేజ్ లో గర్భధారణ ఎలోప్మెంట్ పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలి



**టీనేజ్ గర్భధారణ ఎలోప్మెంట్ పై అవగాహనా కార్యక్రమం... యువత సోషల్ మీడియా వాడకం తగ్గించాలి... మునిసిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి...**



**చేవెళ్ళ, నేటిధాత్రి:** చేవెళ్ళ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం చేవెళ్ళ మున్సిపల్ పరిధిలోని చేవెళ్ల 1,2,3,4, ఊరెళ్ళ 1,2, కేసారం, మల్లారెడ్డి గూడ, కందవాడ-1,2,3, మల్కాపూర్-1,2, దామరగిద్ద, రామన్నగూడ, ఇబ్రహీంపల్లి,మొండివాగు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో భాగంగా చేవెళ్ళ మునిసిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చైల్డ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ టీనేజ్ లో గర్భధారణ, ఎలోప్మెంట్ పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అమ్మాయిలు ఎవరో ఏదో చెప్పారని అబ్బాయిల వలలో పడి బంగారు జీవితాన్ని ఆగం చేసుకోవద్దని కోరారు. ముఖ్యంగా పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, సోషల్ మీడియా ఫోన్ ల వాడకం తగ్గించాలని, అలాగే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్ .వెంకటేశం ,కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీను, ఎస్ఐ శిరీష , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రేవతి , సంబంధిత వార్డు కౌన్సిలర్లు , అంగన్వాడీ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ఉమారని, ప్రవీణ, ఆశా వర్కర్లు, మునిసిపల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన దొంతి... భక్తి జోష్‌లో కాటమయ్య ఉత్సవాలు



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న కాటమయ్య ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన బోనాల పండుగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, భక్తి భావంతో బోనాలు మోసి కాటమయ్య కి బోనాలు సమర్పించారు. సంప్రదాయ వేషధారణలో బోనమెత్తిన నాయకులు భక్తులతో కలసి ఊరేగింపులో పాల్గొనడం విశేషం. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రార్థించారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు, గౌడ సంఘ మహిళలు, పురుషులు, చిన్నలు, పెద్దలు ,వృద్ధులు, హాజరై కాటమయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యుత్ దీపాల కాంతులతో అలంకరించిన వీధులు, బోనాల ఊరేగింపుతో నెక్కొండ మండల కేంద్రం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తుల నినాదాలతో ప్రాంతం మార్మోగింది.

# నేరాల నియంత్రణలో పెట్రోకార్, బ్లూ కోల్ట్ వాహనాల కీలక పాత్ర

**పోలీస్ వాహనాల కోసం నూతనంగా నిర్మించిన షెడ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.**



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ వాహనాల పార్కింగ్ మరియు సంరక్షణ కోసం నూతనంగా నిర్మించిన షెడ్‌ను జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ప్రారంభించరు. అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కు కేటాయించిన పెట్రోకార్ వాహనాలను తనిఖీ చేసి వాహనాల నిర్వహణపై ఆరా తీసారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతు ...జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నేర సమాచారం అందిన వెంటనే పోలీస్ బృందాలు బ్లూ కోల్ట్ మరియు పెట్రోకారు ద్వారా చేరుకొని క్షేత్ర స్థాయిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రజలకు రక్షణ కల్పిస్తున్నాయన్నారు. ప్రజలకు తలెత్తుతున్న సమస్యలకు తక్షణమే స్పందించి సత్వర సేవలు అందించేందుకు రాష్ట్ర పోలీస్ శాక నుండి కేటాయించబడిన పెట్రోకార్ ,బ్లూ కోల్ట్ వాహనాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక జాగ్రతలు తీసుకోవాలన్నారు. వాహనల డ్రైవర్లు వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్ లో ఉండేలా చూసుకోవాలని అప్పుడే ఘటన స్థలానికి సకాలంలో చేరే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం అధికరులతో ఎస్పీ కలసి వాహనాల షెడ్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు,సి.ఐ లు ఆర్.ఐ లు వాహనాల డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వీయ గణన నమోదు చేసుకున్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** క్యాంపు కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ నమోదు చేసుకున్న భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం శాసన సభ్యులు క్యాంపు కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వీయ గననలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకు https://se.census.gov.in లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గననలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఎన్యూమ రేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్, డిప్యూటీ ఎస్ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో పెట్రోకార్, బ్లూ కోల్ట్ వాహనాల పాత్ర కీలకం

**నూతనంగా నిర్మించిన షెడ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే...**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ వాహనాల పార్కింగ్ మరియు సంరక్షణ కోసం నూతనంగా నిర్మించిన షెడ్‌ను జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ప్రారంభించరు. అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కు కేటాయించిన పెట్రోకార్ వాహనాలను తనిఖీ చేసి వాహనాల నిర్వహణపై ఆరా తీసారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతు ....జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నేర సమాచారం అందిన వెంటనే పోలీస్ బృందాలు బ్లూ కోల్ట్ మరియు పెట్రోకారు ద్వారా చేరుకొని క్షేత్ర స్థాయిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రజలకు రక్షణ కల్పిస్తున్నాయన్నారు. ప్రజలకు తలెత్తుతున్న సమస్యలకు తక్షణమే స్పందించి సత్వర సేవలు అందించేందుకు రాష్ట్ర పోలీస్ శాక నుండి కేటాయించబడిన పెట్రోకార్ ,బ్లూ కోల్ట్ వాహనాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక జాగ్రతలు తీసుకోవాలన్నారు. వాహనల డ్రైవర్లు వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్ లో ఉండేలా చూసుకోవాలని అప్పుడే ఘటన స్థలానికి సకాలంలో చేరే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం అధికరులతో ఎస్పీ కలసి వాహనాల షెడ్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు,సి.ఐ లు ఆర్.ఐ లు వాహనాల డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ కులగణనపై కేంద్రం స్పష్టతనివ్వకపోతే..

**ప్రధాని పర్యటనను అడ్డుకుంటాం... బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్.....**



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** బీసీ కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనివ్వకుండా జాతీయ జనగణనలో దేశ ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునివ్వడం బీసీలను నమ్మించి మోసం చేయడమేనని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది ఏప్రిల్ 30న ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జాతీయ జనగణనలో సమగ్ర కులగణన చేపడతామని నిర్ణయం తీసుకుని, ఆదివారం నుంచి ప్రారంభమైన జనగణనలో బీసీలను లెక్కించకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో 33 ప్రశ్నావళిని రూపొందించి..34వ ప్రశ్నగా బీసీ కుటుంబాలను ఎందుకు చేర్చలేదని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. బీసీ కులాలను లెక్కించకుండా కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణనను ఎన్నిసార్లు లెక్కించిన బీసీలకు ఒరిగేదేమి లేదని, బీసీలకు ప్రయోజనం లేని జాతీయ జనగణన ఎవరి కోసమని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. బీసీల కులగణనపై బీజేపీ ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకుంటే మే 10న నరేంద్ర మోడీ చేపట్టబోయే తెలంగాణ పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మహిళా బిల్లును అడ్డుకుంటున్న వారు మహిళా ద్రోహులంటున్న బీజేపీ..బీసీ మహిళా సబ్ కోటా కల్పిస్తామని ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. మహిళా ఆగ్రహ సభలు నిర్వహిస్తున్న బీజేపీ ఏ మహిళల ప్రయోజనాల కోసం బిల్లు తీసుకువస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలోని 40 కోట్ల మంది బీసీ మహిళల ఆకాంక్షలను గౌరవించకుండా..10 శాతం ఉన్న మహిళల కోసం మహిళా బిల్లును తీసుకువస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజాసేవకే ఎమ్మెల్యే దంపతులు

**మంచిర్యాల,నేటిధాత్రి:** ప్రజాపక్షం శ్రీరాంపూర్ మంచిర్యాల జిల్లా ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, వారి జీవితాలను పూర్తిగా ప్రజాసేవకే అంకితం చేసిన ఎమ్మెల్యే దంపతులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మలని 29వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్ కొనియాడారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖమ్మల 40వ పెళ్లిరోజు సందర్భంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీరాంపూర్ బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి పెళ్లిరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్బంగా బండారి సుధాకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి, అనేక సేవా కార్యక్రమాలను అందిస్తూ ప్రజల మనసులో ఆదర్శ దంపతులుగా నిలిచారని కొనియాడారు. ప్రజల ఆశీస్సులతో వారిద్దరు నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉంటూ మరెన్నో పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోబి పేట్ క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి వివేక్

**కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.... కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలన్న ... మంత్రి వివేక్, ఎమ్మెల్యే యాదయ్య....**



**చేవెళ్ల, నేటిధాత్రి:** శంకర్పల్లి మండలం దోబి పేట్‌లోని ఎన్ సి సి కంపెనీలో సోమవారం భారీ క్రేన్ కూలటంతో జరిగిన ప్రమాదంలో గాయపడి శంకర్‌పల్లి పట్టణంలోని లలిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కార్మికులను మంగళవారం మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య క్షతగాత్రులను పరామర్శించారు. గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్, ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. అలాగే ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు, ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకుని , బాధితులకు కంపెనీ బాధ్యత వహిస్తూ యాజమాన్యం తరఫున అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి కార్మికుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన పరిహారం అందేలా యాజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత హార్వెస్టర్లకు (యజమానులకు /నిర్వాహకులకు) శిక్షణ

**అవగాహన కార్యక్రమం యాసంగి సీజన్ - 2025-26.... (వరి ధాన్యం కొనుగోలు పై మండల స్థాయిలో సమన్వయ సమావేశం)..**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల స్థాయిలో రైతు వేదిక, వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారి సురేందర్ రెడ్డి, తహసీల్దార్ సునీత, ఎస్సై ముప్పుసురేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గార్ల ఆధ్వర్యంలో వరి కోత హార్వెస్టర్ల యజమానులకు మరియు నిర్వాహకులకు అలాగే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వరి ధాన్యం కోత మరియు కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు అయిన నీడ సౌకర్యం, ఎలక్ట్రానిక్ తూకం మెషిన్, ప్యాడి క్లీనర్, తాగు నీరు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మరియు ఎస్సైముప్పుసురేశ్ మాట్లాడుతూ వరి కోత సమయంలో వరి కంబైన్డ్ హార్వెస్టర్ యొక్క బ్లోయర్ ఆక్టివ్/ఆన్ లో ఉండాలనివరి కంబైన్డ్ హార్వెస్టర్ మెషిన్ RPM 18 నుండి 20 ఉండాలనిగ్రౌండ్ స్పీడ్ రేంజ్/గేర్ రేషియో ఎప్పటికి దీ2 నుండి A1 కు ఉండే విధంగా చూసుకొని వరి కోతలు చేయాలని, తద్వారా తాలు, తప్ప, గడ్డి పోసలు లేకుండా నాణ్యమైన వరి ధాన్యం వస్తుందని తెల్పడం జరిగింది. కావున వరి కోత హార్వెస్టర్ల యజమానులు, రైతు సోదరులు ఈ జాగ్రత్తలు పాటించాలని కొరడమైనది. "A" గ్రేడ్ వరి రకం క్వింటాల్కు రూ. 2389, సాదారణ రకం రూ. 2369 కనీస మద్దతు ధర అందించడం జరుగుతుంది. కావున రైతు సోదరులు నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నవి మరియు ఇతర నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పి ఎ సి ఎస్ ఇంచార్జీలు, హార్వెస్టర్ యజమానులు/నిర్వాహకులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఖబడ్దార్ ఒంటెద్దు నరసింహారెడ్డి.



**ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత నరసింహారెడ్డి, రఘు లకు లేదు.... ఉత్తమ్ కుమార్ రెడ్డికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి... కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వర ప్రసాద్ రెడ్డి....**



**కోదాడ, నేటిధాత్రి:** రాష్ట్ర భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శించే అర్హత బిఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, పిల్లుట్ల రఘు లకు లేదని వారి స్థాయి మరిచి విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఊరుకోరని కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి, ముదిరాజు సంఘం రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్ లు ఖండించారు మంగళవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో వరప్రసాద్ రెడ్డి నివాస గృహములో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హుజూర్నగర్ కు చెందిన పిల్లుట్ల రఘు అనే వ్యక్తి బిఆర్ఎస్ లో చేరుతున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై దుర్మార్గంగా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుందన్నారు. అలాగే ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసిన శాసనసభ ఎన్నికల్లో, ఎంపీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ మెజార్టీ వచ్చిందన్నారు. గ్రామంలో ఏమి చేయలేక ఒక ముఠాగా ఏర్పడి దోచుకున్న చరిత్ర ఒంటెద్దు నరసింహారెడ్డిది అన్నారు. ముఖ్యమంత్రి మంత్రులపై అర్థరహిత విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో హుజూర్నగర్ నియోజకవర్గాలలో వారి పర్యటనలు కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకొని తిరగనివ్వరని హెచ్చరించారు. ఈ ఇరువురు నాయకులు స్థాయిని గుర్తుంచుకొని మాట్లాడాలని లేనిపోని విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈడ్చి రోడ్డుకు కొడతారని హెచ్చరించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అవినీతి మచ్చలేని అనేక అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గం 200 కోట్లతో నిర్మిస్తున్న 2160 ఇండ్లు కంటికి కనిపించట్లేదా, ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్లను అభివృద్ధి చేయడం కూడా దుర్మార్గమా అని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని మీరు దుర్మార్గులని ఇప్పటికైనా అబద్దపు అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన విమర్శలను తాము వదిలేది లేదని ఈ విషయంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టు నోటీసులు కూడా అందిస్తామన్నారు. ఒంటెద్దు నరసింహారెడ్డి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అనంతరం కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒంటెద్దు నరసింహారెడ్డి పిల్లుట్ల రఘు లపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, ఉపసర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, గణపవరం గ్రామ సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య, రామలక్ష్మీ పురం సర్పంచ్ తులసమ్మ గంగిరెడ్డి, కన్నా రెడ్డి, కూచిపూడి తండా సర్పంచ్ హాజీ నాయక్, దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, కాంగ్రెస్ నాయకులు మండలపు శేషు, ఇర్ల నరసింహారెడ్డి, పులి ఇస్సాకు, ప్రసాద్ రెడ్డి,ముకుంద,కాంగ్రెస్ పార్టీ గుడిబండ గ్రామ అధ్యక్షులు ఎస్కే రఫీ, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి లో ఘోర ప్రమాదం



**క్రేన్ కుప్పకూలి ఐదుగురు మృతి , 11 మందికి తీవ్ర గాయాలు... మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల పరిహారం ప్రకటన...**

**శంకర్‌పల్లి, నేటిధాత్రి:** శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం సమీపంలో సోమవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బలమైన ఈదురు గాలులు వీయడంతో భారీ క్రేన్ అకస్మాత్తుగా కుప్పకూలి అక్కడ పని చేస్తున్న కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం సంభవించిన వెంటనే స్థానికులు, సహచర కార్మికులు స్పందించి శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. వారిలో



కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై ఎన్ సీసీ సంస్థ స్పందిస్తూ, మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున నష్ట పరిహారం అందించనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక సమాచారం ప్రకారం క్రేన్‌లో సాంకేతిక లోపం లేదా భద్రతా ప్రమాణాల లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అయితే అసలు కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, నేటిధాత్రి:** అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మన కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి కార్యాలయ రికార్డులు, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ సమ్మేళనం



**హిందూ ఐక్యతతో భారతదేశాన్ని విశ్వగురు స్థాయికి తీసుకెళ్దాం..... ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన లక్ష్యాన్ని సాధిద్దాం....**

**జైపూర్, నేటిధాత్రి:** శెట్టిపల్లి రామాలయాన్ని కేంద్రంగా తీసుకొని రామరావుపేట, ఇందారం, టేకుమట్ల, ఎల్కంటి, శెట్టిపల్లి, బెజ్జాల, నర్సింగాపూర్, మద్దులపల్లి, కుందారం గ్రామాల ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది హిందువులు పాల్గొని తమ ఐక్యతను చాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ రామదాసు శ్రేయాంశు మహరాజ్ హాజరయ్యారు. ప్రధాన వక్త ప్రభుకుమార్ జీ హిందువులకు సందేశం ఇస్తూ,భవిష్యత్తులో మన ఐక్యత వల్ల భారతదేశం విశ్వగురు స్థానంలో నిలబడాలని పేర్కొన్నారు. అలాగే ఆర్ఎస్సెస్ పంచ పరివర్తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు.

# జన గణన లో సెల్ఫ్ ఎన్యుమరేషన్...

**మీ ఫోన్ ద్వారా జన గణన లో మీ కుటుంబ వివరాల మీరే పొందుపరచుకోవచ్చు**



**మహబూబాబాద్, నేటిధాత్రి:** ఫీల్డ్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్ పెనుగొండ ఆధ్వర్యంలో ( రేవ) జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ కి సెల్ఫ్ ఎనమరేషన్ చేయనైనది, ప్రతి ఒక్కరు ఈ సెన్సెస్ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జన గణన కార్యక్రమం లో మొదట సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానాన్ని మొదట ప్రారంభించేందుకు ప్రక్రియ మొదలైందని విద్యావంతులు ఎవరైనా మొబైల్ ఫోన్ ద్వారా తమ కుటుంబ సభ్యుల వివరాలు మరియు నివాసాల వివరాలు పొందుపరచవచ్చని ఈ విధానం వల్ల జన గణన సులభంగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయవచ్చని ఫీల్డ్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ గా బాధ్యతలు చేపట్టి ప్రతి ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు నివాసాల వివరాలు సేకరించి జనగణన చేస్తారని అన్నారు. ఈనెల 26న ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ముగిసిందని, ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని విద్యావంతులు ఎవరికి వారు వారి కుటుంబాలను నివాస వివరాలను వారే పొందుపరచుకోవచ్చని ఈ విధానాన్ని అందరూ పాటించాలని సూచించారు. ఎన్యుమరేటర్ గా విధులు నిర్వహించే ప్రభుత్వ ఉపాధ్యాయులు మే 11 తేదీన ప్రతి ఇంటికి జన గణన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకించండి



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో స్థానిక ప్రజానంఘాల కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జూవీ ములుగు మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు కొర్ర రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఎన్నో ప్రాణాలు బలిదానం చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఈరోజు కేంద్రంలో పరిపాలిస్తున్న నియంత నిరంకుషత్వ పాలకుడు నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ చట్టం గా ఉంటే అమలు చేయాల్సి వస్తుందని లేబర్ కోడ్స్ రూపంలో తీసుకువస్తూ ఈరోజు దేశ కార్మికులందరినీ అగాధంలోకి నెట్టివేస్తూ ఆర్థిక శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు ఈ విధమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ దోపిడిని దేశ ప్రజానికమంతా వ్యతిరేకించాలని ఈ మేడే సందర్భంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున కార్మిక హక్కులను ఎలుగెత్తి చాటుతూ కార్మికుల పండుగ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ కూడా కార్మికులకు మద్దతుగా నిలబడాలని ఆయన కోరారు అలాగే ఈ జిల్లా వ్యాప్తంగా అనేకమంది ప్రజలు రోజువారిగా కార్మిక విధులు నిర్వహిస్తే తప్ప జీవనం గడవని పరిస్థితి ఉందని అలాంటి "ప్రజా కార్మికుల పని గంటల శ్రమదోపిడిని హక్కులు కావాలని అడిగే హక్కు ను ఐక్యమత్యంగా ఉండే సంఘటిత తత్వా సంఘాలను" లేకుండా చేస్తున్న ప్రభుత్వాలకు కార్మికులు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు అనంతరం మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను వెనక్కి తీసుకోవాలని 12 గంటలకు పెంచిన పని గంటల సమయాన్ని ఎనిమిది గంటలకు కుదించాలని కార్మికులు హక్కులు సాధించుకునేందుకు సంఘటితమయ్య సంఘాల నిర్మించుకోవడానికి అవకాశాలు కల్పించాలని కేరళ రాష్ట్ర ప్రభుత్వం లాగా నాలుగు లేబర్ కోర్సును అమలు చేయకుండా ఉండడం కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని అలాగే కనీస వేతనాలు ఉద్యోగ భద్రత వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల కార్మికులు ప్రజలు ఐక్యమై నిరంకుశ నియంత ప్రభుత్వాలపైన పోరాటాలు చేయక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, కొర్ర రాజు, సద్దాంహుస్సేన్, కల్వల రవీందర్, రూప్ సింగ్, చంటి, బత్తిని రాజు, తదితరులు పాల్గొన్నారు

# సీఐ విశ్వేశ్వర్‌కు ప్రశంసా పత్రం

**విధుల్లో నిబద్ధతకు కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ గుర్తింపు... పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై ప్రత్యేక ప్రశంసలు...**



గీసుగొండ, **నేటిధాత్రి:** గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ తన విధుల్లో చూపిన ప్రతిభకు గుర్తించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ అభినందించారు. ఈ నేపథ్యంలో సిపి ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. గత కొన్ని నెలలుగా గీసుకొండ సర్కిల్ పరిధిలో నిషేధిత బార్ గుట్కా ప్యాకెట్లు నాటు సారా స్థావరాలపై సిఐ విశ్వేశ్వర్ దాడులు నిర్వహిస్తూ ఉక్కు పాదం మోపుతున్నారు. పోలీస్ విధుల నిర్వహణపై గమనించిన కమిషనర్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశంలో ఈ బహుమతిని అందజేశారు. గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్కా, తంబాకు వంటి నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై సీఐ విశ్వేశ్వర్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నపిల్లలు వ్యసనాల బారిన పడకుండా ఆయన చేపట్టిన నిఘా, అవగాహన కార్యక్రమాలను కమిషనర్ ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. సీఐ విశ్వేశ్వర్ చూపిస్తున్న క్రమశిక్షణ, అంకితభావం ఇతర అధికారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజాసేవలో పోలీసులు ఇదే రకమైన నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని ఉన్నతాధికారులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కవిత ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వలే

**కాళేశ్వరం తదితర విషయాలపై ఎందుకు దాటవేస్తున్నారు... రైతుల గురించి బిఆరఎస్‌ది మొసలి కన్నీరు... కెసిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్....**

**హైదరాబాద్, నేటిధాత్రి:** రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేసిందే కాంగ్రెస్ పార్టీ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఆలోచన చేయడంతోపాటు, పంటలకు మద్దతు ధర చట్టాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన విడియాతో మాట్లాడుతూ.. బీఆరఎస్ పాలనలో తరుగు పేరుతో రైతులను దోపిడీ చేశారని విమర్శించారు. ఏ రైతునూ కలవని కేసీఆర్‌కు తాము ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పిందెవరని నిలదీశారు. సారు బయటకి రారు.. ఎవరినీ కలవరు.. అని స్వయంగా కేసీఆర్ కుమార్తె అన్నారు. రాష్ట్ర రైతులను పట్టించుకోని కేసీఆర్.. ఇతర రాష్ట్రాలకు వెళ్లి చెక్కులు ఇచ్చారని ఆమె చెప్పారు. కవిత చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పని కేసీఆర్.. కాంగ్రెస్‌ను తప్పు పడుతున్నారని మండిపడ్డారు. ముందు ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏడాదికి రూ. 2,800 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ ఇవాళ పంజాబ్‌ను అధిగమించింది. ఈ సీజన్‌లో కూడా 8వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నడుపుతోందన్నారు. మసిపూసి మారేడుకాయ చేయడం బీఆరఎస్ నేతలకు అలవాటు. ధాన్యానికి బోనస్‌గా రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ. 3 వేల కోట్లు వేశాం. వరికి బోనస్ ఇవ్వాలనే ఆలోచన కేసీఆర్‌కు ఎప్పుడైనా వచ్చిందా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. కేసీఆర్ ఒక్క రైతుబంధు అమలు చేసి అన్ని పథకాలు నిలిపివేశారు. పంట నష్ట పరిహారం, వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ ఆపేశారు. ఈ ప్రభుత్వం రైతు భరోసాతోపాటు గతంలోని పథకాలను అమలు చేస్తోంది. బీఆరఎస్ ఎందుకు ఓడిపోయిందో.. పోస్టుమార్టం చేసుకోవట్లేదు. ఆ పార్టీ నేతలు అహంకార ధోరణిలో ఇంకా ప్రజలనే తప్పుపడుతున్నారని ఆది శ్రీనివాస్ విమర్శించారు. చేసిన తప్పులను కెసిఆర్ కూతరు కవితే బయట పెట్టారని అన్నారు. కాళేశ్వరం సహా అనేక విషయాల్లో సంధించిన ప్రశ్నలకు కెసిఆర్ సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేదని అన్నారు.

# కోట్ల గొంతుకల్ని ఏకం చేసిన గులాబీ జెండా

▶▶తెలంగాణ గడ్డ ఉన్నంత వరకు ఇక్కడి ప్రజలు కేసీఆర్ ను మర్చిపోరు...

▶▶స్వరాష్ట్రాన్ని సాధించే వరకు గులాబీ జెండాతో కేసీఆర్ వెనుకడుగు వేయలేదు... ▶▶తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు....



**మొగుళ్లపల్లి, నేటిదాత్రి:** కోట్లాది గొంతుకల్ని ఏకం చేసి..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేంతవరకు విశ్రమించకుండా ఉద్యమం చేపట్టిన గొప్ప పార్టీ గులాబీ పార్టీ అని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రాన్ని సాధించేంత వరకు విస్తమించకుండా పోరాటం చేశారని తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు ( నవత వెంకన్న ) అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి సోమవారంతో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాటి సీమాంధ్ర కుట్రలకు, పాలకుల పనితీరుతో తెలంగాణ ప్రజలు అరిగోసపడుతున్న తీరును చూసి చలించిపోయిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ ప్రజలు బాగుపడతారని భావించి బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ ఏర్పాటు నుంచి నేటి వరకు తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం, భద్రత, ఉద్యోగాలు, ఉపాధి, నీళ్లు, నిధులు వంటి అంశాలపై గులాబీ పార్టీ రాజీలేని పోరాటం చేస్తూనే ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సకల జనులను ఏకం చేసి, ఉద్యమంలో భాగస్వాములను చేసి, అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తూ..14 ఏళ్ల పాటు ఉద్యమాన్ని ఉధృతంగా నడపడంతో పాటు రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అభిప్రాయపడ్డారు. నాటికి నేటికి గులాబీ పార్టీ లక్ష్యం తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనే భావనతో పని పనిచేస్తుందని చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ను మాత్రం ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరన్నారు. రానున్న రోజుల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజా సంక్షేమాలు, అభివృద్ధి ఫలాలు మనందరికీ అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గులాబీ పార్టీలో పని చేస్తున్నందుకు మనందరం గర్వపడాలని, పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపుతో పాటు గౌరవం కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

▶▶అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి... ▶▶పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**గీసుకొండ, నేటిధాత్రి:** గ్రామాలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గీసుకొండ మండల అధికారులను ఆదేశించారు.

మంగళవారం గీసుగొండమండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .గ్రామపంచాయతీల కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు గ్రామాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.ప్రధానంగా మంచినీరు, విద్యుత్, డ్రైనేజ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న మెరుగైన వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సంక్షేమ పథకాలలో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ అధికారులు ప్రజలు సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి సాధించాలి.గ్రామాలలోని ఓహెచ్ ఎస్సార్ వాటర్ ట్యాంకులలో మిషన్ భగీరథ, రా వాటర్ కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నీటి వృధా అని అరికట్టాలని, నీటిని సక్రమంగా వాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అలాగే గుడుంబా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గంజాయి మరియు డ్రగ్ సంబంధించిన ఏవైనా అసంఘీక కార్యక్రమాలు జరిగినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.గ్రామల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి అన్నారు.రేషన్ షాపులలో బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒకరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.

# గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్న గర్భిణీలకు సర్పంచ్ కిట్ కార్యక్రమం

▶▶రఘునాథ్‌పల్లి గ్రామంలో సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య దంపతుల సేవా కార్యక్రమం... ▶▶ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న సర్పంచ్



**అయినవోలు, నేటిధాత్రి:** రఘునాథ్‌పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య మరియు ఆయన సతీమణి ఎడ్ల లీలావతి దంపతులు గ్రామంలోని ప్రతి ఒక్కరిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు చీరలు, గాజులు, పండ్లు, ఐరన్ మాత్రలు మరియు "సర్పంచ్ కిట్" పేరుతో అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. "ప్రైవేట్ హాస్పిటల్ వద్దు -- గవర్నమెంట్ హాస్పిటల్ ముద్దు" అనే సందేశాన్ని ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో తాను వ్యక్తిగతంగా వాహనం పంపించి సహాయం చేస్తానని, అవసరమైతే ఆర్థికంగా కూడా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామంలోని ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది అందరూ గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేయించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏపీఎం, సీసీ, సీఏ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

▶▶జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేసి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లకు నిర్మించుకోవాలని,ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మండలంలోని రేగులగూడ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు,పరిసరాలు, మెనూ అమలు సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీపీఆర్ఓకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ అభినందనలు



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఏడుకొండలు ఇటీవల బాధ్యతలు స్వీకరించగా..మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ ఏడుకొండలుకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం భేటీ

▶▶కొత్త వరివంగడాలను విడుదల చేసిన అధికారులు

**ఆదిలాబాద్, నేటిధాత్రి:** కొత్త వరి, సోయా వంగడాలను అధికారులు విడుదల చేశారు.ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశం మంగళవారం ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరయ్యారు. గతేడాది చేపట్టిన విస్తరణ, 2026-2027 సంవత్సరానికి గాను వానాకాలం, యాసంగిలో చేపట్టనున్న కార్యక్రమాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఆయా జిల్లాల వ్యవసాయాధికారులు మాట్లాడుతూ జిల్లాల్లోని వాతావరణ పరిస్థితులు, సాగవుతున్న పంటలు, శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. గతేడాది నిర్వహించిన సమావేశం సిఫారసులపై కార్యాచరణ నివేదికను కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. బి.రాంప్రసాద్, ఉత్తర తెలంగాణ మండలాల్లో గతేడాది చేపట్టిన వివిధ విస్తరణ కార్యక్రమాల గురించి ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. రాంగోపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డా. ఎం, బాల్ రాజ్, విస్తరణ సంచాలకులు డా. యాకాద్రి, వ్యవసాయ మిషనరేట్ ప్రతినిధి అనిత, ఉత్తర వ్యవసాయ విస్తరణ సలహా మండలి సభ్యుడు కె. నరసింహ నాయుడు, తెలంగాణ జిల్లాల వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో అందుబాటులోకి పెట్రోల్, డీజిల్



**ఖమ్మం, నేటిధాత్రి:** గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.



▶▶ఎంపీ రవిచంద్ర కు పెట్రోలియం డీలర్ల కృతజ్ఞత

పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యధావిధిగా వినియోగదారులకు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.

# ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం

▶▶ఉగ్రవాదానికి ఊతమిచ్చే దేశాలను తిప్పికొట్టాలి

▶▶షాంఘై సహకార రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు.ఉగ్రవాదం పై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. పవాల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని అన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

# వారిపై కఠిన చర్యలు తీసుకోవాల

**అమరావతి, నేటిధాత్రి:** ఇంధనాన్ని పక్కదోవ పట్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహరఆదేశాలు ఇచ్చారు. పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు ఉన్నా సరే.. లేదని వాహనదారులకు చెబుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంధన సమస్యపై మంత్రి నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వినియోగదారుల సేవా కేంద్రం టోల్ ఫ్రీ నంబర్ 1967కు వచ్చిన ఫిర్యాదుల్లో అధిక భాగం పెట్రోల్ బంకులు ఇంధనం ఇవ్వడం లేదని వస్తున్నాయన్నారు. ఈ ఫిర్యాదులపై జిల్లావారీగా రిపోర్టులు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో పెట్రోల్ బంకుల మసివేతలు క్రమంగా తగ్గుతున్నాయని మంత్రి తెలిపారు. ఆయిల్ కంపెనీల నుంచి డిస్పాచ్‌లు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వస్తున్న లోడ్లు వాహనదారులకు పూర్తిస్థాయిలో అందేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఆక్వా రైతులు ప్రస్తుతం కీలక సమయంలో ఉన్నారని.. వారికి ఏ పరిస్థితుల్లోనూ ఇంధన కొరత రాకుండా చూడాలని తెలిపారు. రబీ పంట కోతల సమయంలో కూడా రైతులకు ఆయిల్ సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బంది ఏర్పడితే ఉన్నతాధికారులు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయాలని, సోషల్ విడియాలో అనవసరమైన పుకార్లు వ్యాప్తి చేసేవారిపై నిఘా ఉంచాలని సూచనలు చేశారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పరిస్థితి పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చే వరకు నిరంతర సవిక్ష, సమన్వయం అవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# పార్లమెంటులో ఏం జరుగుతుందో తెలుసుకో

▶▶కేసీఆర్‌కు ఎంపి మల్లు రవి చురకలు

**హైదరాబాద్, నేటిధాత్రి:** పార్లమెంటులో ఏం జరుగుతుందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేదని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి మరోసారి మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ఫాం హౌస్‌లో ఉండే కేసీఆర్‌కు పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో తెలియనట్లు ఉందన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌కు ఆయన హితవు పలికారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలని తాము వెంటనే పార్లమెంట్‌లో డిమాండ్ చేశామని ఈ సందర్భంగా మల్లు రవి గుర్తు చేశారు. అలాగే పార్లమెంట్ బయట కూడా కాంగ్రెస్ ఎంపిలు ఆందోళన చేశారని అన్నారు. ఇవన్నీ బిఆర్ఎస్ నేతలకు తెలియవా అన్నారు. పార్లమెంట్‌లో తేజస్వీ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిందన్నారు. కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన సూచించారు.

# తరుపేరుతో రైతుల లూటీ

▶▶ఆందోళనకు దిగిన రైతులు

**నల్లగొండ, నేటిధాత్రి:** గట్టుప్పల్ మండలంలోని తెరట్పల్లి గ్రామంలో రైతు సేవా సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై కూర్చొని రైతులు ధర్నా చేశారు. తేమ, తరుగు పేరుతో క్వింటాకు 8 కిలోలు కోత విధిస్తున్నారని వాపోయారు. ధాన్యం కోత వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. లారీలు రాక పోవడంతో మార్కెట్లో ధాన్యం నిల్వలు అలాగే ఉండిపోయాయని.. అకాల వర్షం పడితే రైతులు నష్ట పోతారని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ధాన్యం తరుగును వెంటనే ఆపాలని, సకాలంలో కొనుగోళ్లు చేయాలని రైతులుడిమాండ్ చేశారు.

# లొంగిపోయిన మావోలకు పునరావాసం

▶▶పర్యాటక శాఖలో గిరిదర్శక్ గైడ్లుగా శిక్షణ

**హైదరాబాద్, నేటిధాత్రి:** రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి. పర్యాటక శాఖలో గిరి దర్శక్ గైడ్ల పేరుతో వారికి ఉద్యోగాలు కల్పించింది. వారంతా కర్రెగుట్టలు, భద్రాచలం, ములుగు జిల్లాల్లో విధులు నిర్వహించనున్నారు. అందుకోసం వారికి.. నెల రోజులపాటు తెలంగాణ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఎసఐబీ), పర్యాటక శాఖ సంయుక్తంగా శిక్షణ అందించాయి. ఈ శిక్షణ పూర్తి కావడంతో.. వారిని పర్యాటక శాఖలో కొలువుల్లోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. అందుకోసం'ఆపరేషన్ కగార'ను తెరపైకి తీసుకు వచ్చింది. లొంగిపోయిన మావోయిస్టులకు నగదుతోపాటు పునరావాసం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకటించాయి. దీంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాల ఎదుట భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం.. వారిని గిరి దర్శక్ గైడ్లుగా పర్యాటక శాఖలో ఉద్యోగాలు కల్పించింది.

# తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

▶▶ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి

▶▶దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్

▶▶భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండల తీవ్రత కారణంగా తెలంగాణలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. వడదెబ్బతో ముగ్గురు మృతి చెందగా, పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇకపోతే దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యుత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్థభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది. గత ఏడాది అత్యధికంగా విద్యుత్తు వినియోగం జూన్‌లో రికార్డు అయ్యింది. 2025 జూన్‌లో ఓ రోజు గరిష్టంగా సుమారు 242.77 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. 2024లో గరిష్టంగా 250గిగావాట్ల విద్యుత్తును మే నెలలో వాడారు. ఇక 2023లో సెప్టెంబర్‌లో సుమారు 243.27 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నట్లు ఐఎండీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

# ఇలాగైతే విమానాలను నడపలేం

▶▶విమాన ఇంధన ధరలను అదుపు చేయండి...

▶▶వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి...

▶▶కేంద్ర విమానయాన శాఖకు ఎఫఐఏ లేఖ...

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫఐఏ సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరఫున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫఐఏ ప్రకారం.. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ ) భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. విమాన ఇంధన ధరల పెరుగుదల వల్ల విమానాల నిర్వహణ కష్టమైపోతోంది. ఏటీఎఫ్ ధరలు చమురు సంస్థలకు అందుబాటులో లేకుండా పెరిగాయి. ఒక కిలోలీటర్ చమురుకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోంది. పశ్చిమాసియాలో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా ఎయిర్ లైన్స్ సంస్థల వ్యయంలో 30,40 శాతం ఇంధనానికి ఖర్చవుతుంది. కానీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల పెరుగుదలవల్ల ఈ ఖర్చు 55,60 శాతం పెరిగింది. అందుకే కేంద్రం త్వరగా జోక్యం చేసుకుని ధరలు తగ్గించాలని ఎఫఐఏ కేంద్రాన్ని కోరుతోంది. ఏటీఎఫ్ పై ప్రస్తుతం విధిస్తున్న 11 శాతం పన్నును తగ్గించాలని, అలాగే, రాష్ట్రాలు విధించే వ్యాట్ కూడా తొలగించాలనిల కేంద్రాన్ని కోరుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 25 శాతం వరకు వ్యాట్ ఉన్న సంగతిని ఎఫఐఏ ప్రస్తావిస్తోంది. అలాగే, ఇంధన ధరల్లో స్థిరత్వం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఎఫఐఏ కోరుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల అనేక మార్గాల్లో విమానాలు నడపడం ఆయా సంస్థలకు భారంగా మారుతోంది. అంతేకాదు.. కొన్ని రూట్లలో విమాన సర్వీసుల్ని తగ్గించడం, రద్దు చేయడం చేస్తున్నాయి. ఫ్యూయల్ ధరలు పెరిగితే, అంతిమంగా విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....





మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# ఆరోగ్య ధాత్రి

## మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్ ఇవే..!

మార్చిలోనే భానుడి ప్రతాపంతో ఎండ తాకిడి మొదలైంది. మధ్యాహ్నం సమయంలో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. వేసవి తాపం తీర్చుకునేందుకు జనం పండ్ల రసాలు వంటివి తీసుకోవడం సహజం. అయితే మధుమేహులు తమ షుగర్ లెవెల్స్ పెంచని సమ్మర్ డ్రింక్స్‌ను ఎంచుకోవడం మేలు. ఎలాంటి పరిస్థితులోనూ పండ్ల నుంచి తీసిన రసాన్ని మధుమేహులు తీసుకోరాదని బెంగళూర్‌కు చెందిన డైటీషియన్ నిధి నిగం హెచ్చరిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లో పండులో ఉన్నంత ఫైబర్ ఉండదని దీంతో వెనువెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అయితే ప్రత్యామ్నాయ సమ్మర్ పానీయాలతో మధుమేహులు తమ దాహార్తి తీర్చుకోవచ్చని సూచిస్తున్నారు.

డయాబెటిక్‌తో బాధపడేవారు వారి షుగర్ లెవెల్స్ పెరగకుండానే హైడ్రేట్‌గా ఉండేందుకు ఇంటి నుంచే కొన్ని సహజసిద్ధమైన, ఆరోగ్యకర కూలింగ్ డ్రింక్స్ తయారుచేసుకోవచ్చని డైటీషియన్ కవితా దేవ్‌గన్ చెబుతున్నారు. భోజనానికి ముందు ఈ సమ్మర్ డ్రింక్స్ తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఇక మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్‌ను పరిశీలిస్తే..



**సబ్జా సీడ్స్‌తో కొబ్బరి నీరు,చియా సీడ్ డ్రింక్,కోకుమ్ షర్బత్,మజ్జిగ, క్రాన్‌బెర్రీ జ్యూస్,వెజిటబుల్స్ జ్యూస్**

## స్ట్రాబెర్రీస్, ద్రాక్ష తినేముందు ఇలా చేయండి..!


స్ట్రాబెర్రీస్, ద్రాక్ష సీజన్ ప్రారంభం కావడంతో వీటిని చాలా మంది ఆస్వాదిస్తుంటారు. అయితే వీటిని తినే ముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వీటిని సరైన రీతిలో శుభ్రం చేయకుండా తీసుకుంటే గొంతు నొప్పి సహా పలు ఇన్ఫెక్షన్లు వెంటాడతాయని ఆరోగ్య సంరక్షకులు చందర్ అస్రానీ చెబుతున్నారు.

ఈ పండ్లపై మిగిలిఉండే ఎరువులు, రసాయనాలను తొలగించేందుకు ఉప్పు నీటిలో 20 నిమిషాల పాటు నానబెట్టి ఆపై డ్రై క్లాత్‌తో తుడిచిన తర్వాతే వాటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



## సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.



**క్యారట్లు**

128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.



**పాలకూర**

30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.



**బ్రకోలిజి**

91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.




**పచ్చి బటానీలు**

160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్ధాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.

డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరఫీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.

డీటాక్స్ జీర్ణ వ్యవస్ధను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్ధ పదార్ధాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్ధాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..



**దానిమ్మ జ్యూస్,నిమ్మ, మింట్‌తో కొబ్బరి నీళ్లు,డీటాక్స్ పసుపు టీ,తేనె, నిమ్మ, అల్లం టీ ,ఆరెంజ్, క్యారెట్, అల్లం డీటాక్స్ డ్రింక్**
**లెమన్, మింట్ డ్రింక్,కీరా, మింట్ డ్రింక్,పింక్ సాల్ట్, అల్లం డీటాక్స్ వాటర్,జీరా వాటర్**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాక్‌రెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్ధాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్ధాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !

డెస్క్, నేటిధాత్రి:
రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందజేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరీవాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్లు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకు కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి ఔటర్ రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్హెచ్ఏఐ) డిపీఆర్ కూడా సిద్ధం చేసి, భూముల నుంచి పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులలో వుండగానే పలివేరుల రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేవిధంగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఒఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల



నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన ప్రక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యాయని, నీటి ఒత్తిడి కూడా ఎన్టీఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్‌అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్‌ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మభ్య పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

# సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

## పిల్లలతో కలసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

# గూగుల్ ..ఏపీకి గేమ్ ఛేంజర్

విశాఖపట్నం, నేటిధాత్రి:
గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు.



ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీ

## 14మంది మహిళల దుర్మరణం




జకార్తా/న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరుగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. గాలింపు ప్రక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధికారులు తెలిపారు. రైల్వే బోగీలు నుజ్జు నుజ్జు అయ్యాయని, వాటిల్లో చిక్కుకున్న వారిని తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. రైలుకు చెందిన మహిళా బోగీ దెబ్బతిన్నదని, బాధితుల్లో అందరూ మహిళలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ఇనుపకడ్డీలను గ్రైండర్లతో కట్ చేశారు. స్థానికంగా తిరిగే లోకల్ కమ్యూటర్ రైలు తొలుత ఓ ట్యాక్సీ ఢీకొన్నదని, ఆ తర్వాత అది మళ్లీ దూరం వెళ్లే మరో రైలును ఢీకొన్నట్లు బాబీ తెలిపారు.

# ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు.

ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు.
ఇకపోతే కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు.
మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఒకటో తేదీన జీతాలు రావడం లేదు

## ఎమ్మెల్యేకు అంగన్‌వాడీల స్పష్టీకరణ

మహబూబాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రజాపాలన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రూనాయక్ పేర్కొన్నారు. దీంతో అక్కడే ఉన్న అంగన్‌వాడీలు 'అయ్యో సార్ మాకు ఒకటో తేదీన జీతాలు రావడంలేదు' అని ముక్తకంఠంతో ఎమ్మెల్యే ప్రసంగానికి అడ్డుతగిలారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులు, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. రామచంద్రూనాయక్ మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని తెలిపారు. దీంతో అక్కడే ఉన్న అంగన్‌వాడీ కలుగజేసుకొని 'సార్ మాకు మాత్రం జీతాలు రావడం లేదు' అని ప్రసంగానికి అడ్డుతగిలారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టిలో జీతాలు పెంచాలనే అంశం ఉందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పగా.. 'సార్ మాకు పోయిన నెల జీతం రూ.13,650 ఇప్పటి వరకు రాలేదు' అని అంగన్‌వాడీలు గుసగుసలాడారు.

# కాలువలకు మరమ్మత్తులు

## తెలుగు గంగ ద్వారా కృష్ణాజలాలు నిలిపివేత



చిత్తూరు, నేటిధాత్రి:
తెలుగు గంగ ప్రాజెక్టు కింద చెన్నైకి సరఫరా చేస్తున్న కృష్ణా జలాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలోని కృష్ణానది నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని ఏపీ సరిహద్దు ప్రాంతమైన కండలేరులో నిల్వవుంచుతారు. అక్కడి నుండి తెలుగుగంగ కాలువ ద్వారా తిరువళ్లూరు జిల్లాలోని పూండి రిజర్వాయర్‌కు మళ్లిస్తారు. ప్రస్తుతం కండలేరు-పూండి మధ్య తెలుగుగంగ ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం చేపట్టిన మరమ్మతుల కారణంగా కృష్ణాజలాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. మరమ్మతులు ఈ నెలాఖరుకు పూర్తిచేశాక మే 1వ తేదీ నుంచి యథావిధిగా కృష్ణాజలాలను సరఫరా చేయనున్నట్లు ఏపీ అధికారులు హామీ ఇచ్చినట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ తెలిపింది. ఇదిలాఉండగా, నగరవాసులదాహార్తిని తీరుస్తున్న పూండి, చెంబరంబాక్కం, పుళల్, షోళవరం, కన్నన్‌కోట, తేర్వైకండిగై రిజర్వాయర్లలో ప్రస్తుతం 7,966 మిలియన్ ఘనపుటడుగుల నీటిని నిల్వవుంచినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే రోజుకు నిల్వవుంచిన నీటిమట్టం కంటే 36 మిలియన్ ఘనపుటడుగులు తక్కువని, ఈ వేసవి సీజన్‌లో తాగునీటి కొరత ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

- అతివేగంతో పాదచారులను ఢీకొన్న కారు
- ప్రమాదంలో నలుగురు వ్యక్తులు దుర్మరణం

విజయనగరం, నేటిధాత్రి:
పూసపాటిరేగ మండలం పేరాపురం వద్ద జాతీయ రహదారి 16పై సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నానికి వెళ్తున్న గుత్తేదారుల మిత్ర బృందం ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగం వల్లే ఈ ప్రమాదం జరిగింది. రాత్రి 12 గంటల సమయంలో అతివేగంగా వచ్చిన కారు.. పేరాపురం వద్ద దుకాణంలో టీ తాగి రోడ్డుపై ఉన్న ఇద్దరు పాదచారులను ఢీకొట్టింది. అనంతరం వాహనాన్ని అదుపు చేయలేక సమీపంలో ఆగి ఉన్న లారీ వైపు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు.. పాదచారులిద్దరూ అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. కారు చోదకుడితో పాటు తీవ్రంగా గాయపడిన మరొకరిని విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మార్గమధ్యలో మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి బొబ్బిలి వాసిగా పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో విశాఖకు చెందిన ఇరిగేషన్ కాంట్రాక్టరు శ్రీనివాస్ మృతి చెందినట్లు భావిస్తున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారిలో అమరావతికి చెందిన ఓ న్యాయమూర్తి బంధువులు ఉన్నారని తెలిసింది. ఎస్పీ ఏఆర్ దామోదర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. సీఐ రామకృష్ణ, ఎస్సై దుర్గాప్రసాద్‌తో కలిసి సహాయక చర్యలు చేపట్టారు.

# ఏఐ యుగంలో గూగుల్ డేటా సెంటర్ కీలకం

- గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు
- గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే

విశాఖపట్నం, నేటిధాత్రి:
ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగింది. మంగళవారం ఉదయం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమి పూజ చేశారు. వన్ గిగా వాట్ సామర్థ్యంతో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో మెగా డేటా సెంటర్‌ను గూగుల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. డేటా సెంటర్‌కు తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలో మొత్తం 600 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అన్ని రకాల అనుమతులను సర్కార్ క్లియర్ చేసింది. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే మాట్లాడుతూ... గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు ఇవాళ చేసిన శంకుస్థాపన 2047 వికసిత్ భారత్‌కు ఓ పునాదిరాయి లాంటిదన్నారు. ఏఐ యుగంలో విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఈ డేటా సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లోనూ ఈ డేటా సెంటర్ అత్యంత ముఖ్యమైనదని చెప్పుకొచ్చారు. గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఇప్పుడు విశాఖ, ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని అన్నారు. ఇంటర్నేషనల్ సబ్ సీ గేట్‌వేగా ఉన్న ముంబై, చెన్నైలతో పాటు విశాఖ కూడా కీలకంగా మారిందని వెల్లడించారు. కొత్త ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఇతర ప్రాంతాలతో విశాఖను అనుసంధానం చేస్తాయని బికాస్ కోలే తెలిపారు. సముద్ర గర్భ లైన్లతో సంప్రదాయ నౌకాయాన మార్గాలు ఇక డిజిటల్ ట్రేడ్ రూట్లుగా మారతాయన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ట్రాలు ఈ డేటా సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం




వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండస్ట్రియల్ కారిడార్‌గా ఎదుగుతున్న ఈ ప్రాంతానికి టెక్ ఫ్యూచర్‌ను అందించేలా ఈ డేటా సెంటర్ ఉంటుందని చెప్పారు. స్థానిక యువతకు ఉద్యోగ భద్రత, ఇంధన భద్రత, నీటి వినియోగం లాంటి అంశాలతో స్థానిక భాగస్వామ్యంతో ముందుకు అడుగులు వేస్తామన్నారు. యువతకు భవితను అందించేలా వారికి అడ్వాన్స్‌డ్ క్లౌడ్, ఏఐలో శిక్షణ కార్యక్రమాలను గూగుల్ నిర్వహిస్తుందని తెలిపారు. 10 వేల మందికిపైగా మహిళలకు మైక్రో ఎంటర్‌ప్రైజ్‌గా మారేందుకు సహకారం అందిస్తుందని అన్నారు. న్యూ ట్రాన్స్ మిషన్ లైన్లు, ఎనర్జీ స్టోరేజి సిస్టమ్స్ లాంటివి ఈ ప్రాంతానికి ఇంధన భద్రతను కల్పిస్తాయన్నారు. విశాఖలోని వివిధ నివాస ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు ఈ ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వం కల్పించేలా ఈ డేటా సెంటర్ నిర్మితం అవుతుందని బికాస్ కోలే వెల్లడించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

హైదరాబాద్, నేటిధాత్రి:
డాలర్ కాస్త బలపడడం, గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం వంటి కారణాలతో మంగళవారం బంగారం ధర తగ్గుదల నమోదు చేసింది. భౌగోళిక, అంతర్జాతీయ రాజకీయ కారణాలతో కాస్త హెచ్చుతగ్గులకు లోనవుతోంది. మంగళవారం ఉదయం పది గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.710 మేర తగ్గుదల నమోదు చేసింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,250గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.650 మేర తగ్గింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,150గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,400గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. కిలోకు 4 వేల రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2.6 లక్షలుగా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా, బెంగళూరులో రూ.2.60 లక్షలుగా ఉంది.

# అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

విశాఖపట్నం, నేటిధాత్రి:
చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.
గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత



కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోటిస్ చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999